
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 103 | శుక్రవారం 24 జూలై 2026 | పేజీలు : 4 | వెల : 3/-




# విద్యా వ్యవస్థకు వెన్నెముక టీచర్లు

## భవిష్యత్తులో పిల్లలే ఆస్తి... 'తల్లికి వందనం'తో ఆర్థిక ఊరట

## ప్రభుత్వ స్కూళ్లో మంచి విద్య...నాణ్యమైన భోజనం

## మెగా పీటీఎం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్



**(అంకుశం, రంపచోడవరం, జూలై 24):** విద్యా వ్యవస్థకు  న్నెముక టీచర్లని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. భవిష్యత్తులో పిల్లలే ఆస్తి. పిల్లలు పుడితే భారం కాదు.. ఆదాయంగా మార్చేశాం అని అన్నారు. శుక్రవారం పోలవరం జిల్లా రంపచోడవరంలో నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం డబ్బులు జమ చేస్తున్నామన్నారు. 67 లక్షల మంది పిల్లలకు రూ.10,120 కోట్లు జమ చేసినట్టు వివరించారు. గిరిజన ప్రాంతాల్లోనే 5లక్షల మందికి రూ.664 కోట్లు వారి ఖాతాల్లో వేశాం. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉంది. విద్యా వ్యవస్థకు వెన్నెముక ఉపాధ్యాయులు. సమాజంలో టీచర్లకు మంచి గుర్తింపు ఉంది. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'తల్లికి వందనం' పథకం ద్వారా ప్రతిబిడ్డకు ఆర్థిక సాయం అందుతుండటంతో తమకు విద్యా ఖర్చుల భారం గణనీయంగా తగ్గిందని గిరిజన మహిళలు అన్నారు. ఈ పథకం తమ పిల్లల చదువుకు ఎంతో అండగా నిలుస్తోంది. 'తల్లికి వందనం' పథకం లబ్ధిదారులైన గిరిజన మహిళలతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తమ పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, బోధనా ప్రమాణాలు ఎంతో మెరుగుపడ్డాయని తెలిపారు. పాఠశాలల్లో మంచి విద్యా వాతావరణం నెలకొల్పడంతో పాటు పరిశుభ్రమైన, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని వివరించారు. అదే విధంగా తమకు స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల పట్టణాలకు వెళ్లి చిరు వ్యాపారాలు చేసుకోవడం సులభమైందని, ఈ పథకం మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడుతోందని గిరిజన మహిళలు తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది విజ్ఞప్తితో వారికీ తల్లికి వందనం అమలు చేస్తున్నామని సీఎంకు మంత్రి లోకేష్ వివరించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ గిరిజన మహిళలతో కలిసి ఆత్మీయంగా సెల్ఫీ దిగారు.

# పార్వతీపురానికి కుంకీ ఏనుగుల తరలింపు

## మంగళగిరి వద్ద స్వాగతం పలికిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## కుంకీలకు స్వయంగా ఆహారం అందించిన పవన్ కళ్యాణ్

**(అంకుశం, రంపచోడవరం, జూలై 24):**

పార్వతీపురం మన్యం జిల్లాలో మానవ--ఏనుగు సంఘర్షణల నివారణ చర్యలను బలోపేతం చేసే దిశగా పలమనేరు ముసలమడుగు ఏనుగుల శిబిరం నుంచి గుచ్చిమి ఏనుగుల శిబిరానికి తరలిస్తున్న శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు జయంత్, అభిమన్యులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ మంగళగిరి క్యాంపు కార్యాలయం వద్ద స్వాగతం పలికారు. గజరాజులకు మార్గమధ్యంలో పూలు చల్లి స్వాగతం పలికిన ఉప ముఖ్యమంత్రి, వాటికి స్వయంగా ఆహారం అందజేశారు. అనంతరం గుచ్చిమి శిబిరానికి బయలుదేరిన - మిగతా2లో




# భక్తి భావాన్ని పెంచేలా ఎస్వీబీసీ ప్రసారాలు

## సృజనాత్మకత, నాణ్యతతో భక్తులను ఆకట్టుకునే కార్యక్రమాలు రూపొందించాలి -- టిటిడి ఈవో  ముద్దాడ రవిచంద్ర



**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 24**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో మరింత భక్తి భావాన్ని పెంపొందించేలా ఎస్వీ వేంకటేశ్వర భక్తి ఛానల్  కార్యక్రమాలను సృజనాత్మకంగా, నాణ్యంగా రూపొందించాలని టిటిడి ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర అధికారులను ఆదేశించారు. శుక్రవారం టిటిడి జేఈవో డా. ఎ. శరత్ తో  కలిసి ఎస్వీబీసీ రోజువారీ ప్రసారాలు, భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పనపై ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, తిరుమల క్షేత్రంలోని స్థూపాలు, మండపాలు, ప్రాకారాలు, తీర్థాలు, ఉపాలయాలు, శ్రీవారి ప్రసాదాల విశిష్టత తదితర అంశాలను భక్తులకు సులభంగా అర్థమయ్యేలా కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు. తిరుమల ఆధ్యాత్మిక వైభవం, శ్రీవారి మహిమను ప్రతి భక్తుడి హృదయానికి చేరేలా ఆకర్షణీయమైన కార్యక్రమాలను రూపొందించాలని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు ఎస్వీబీసీని వీక్షిస్తున్నారని, ప్రతి కార్యక్రమం భక్తులను చివరి వరకు ఆసక్తిగా చూసేలా ఉండాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. భక్తి, భావం, సరళత కలగలిపిన కార్యక్రమాలతో రోజురోజుకు ప్రేక్షకాదరణ పెరిగేలా కొత్త ఆలోచనలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ప్రసారమవుతున్న కార్యక్రమాలను సమీక్షించి, భక్తుల అభిరుచికి అనుగుణంగా మరిన్ని వినూత్నమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు ఎస్వీబీసీ సీఈవో, టిటిడి జేఈవో డా. ఎ. శరత్ మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రసారమవుతున్న కార్యక్రమాల వివరాలను ఈవోకు వివరించారు. హెచ్‌డీపీపీ సహకారంతో ప్రారంభించిన "మహాలక్ష్మీ దీపపూజ" కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని, దీనిని గ్రామీణ స్థాయి వరకు విస్తరించనున్నట్లు తెలిపారు. రానున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేశంలోని ప్రముఖ కళాకారులతో ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ముందుగా నమూనా ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. సమీక్షకు ముందు ఆధ్యాత్మిక విశేషాల విభాగం, ఎడిట్ విభాగం, పలు స్టూడియో  విభాగాలను పరిశీలించి ఈవో పలు సూచనలు చేశారు. విద్యుత్, ఎయిర్ కండిషనర్లను అవసరమైన మేరకే వినియోగించాలని సూచించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబీసీ సీపీవో  ఏ.సి. , ఎస్ఈ మనోహరం, అకౌంట్స్ ఆఫీసర్  విశ్వనాథ రాయల్తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలే సాగు చేసుకోవాలి

## -- ఇరిగేషన్ ఈఎన్‌సీ నరసింహ మూర్తి

**(అంకుశం, విజయవాడ, జూలై 24):**



కృష్ణా డెల్టా పరిధిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని ఇరిగేషన్ ఈఎన్‌సీ నరసింహ మూర్తి రైతులకు సూచించారు. అసాధారణ పరిస్థితులను రైతులు అర్థం చేసుకుని విజ్ఞతతో వ్యవహరించాలని కోరారు. కృష్ణా డెల్టా నీటి పరిస్థితిపై శుక్రవారం ఆయన విజయవాడలోని ఇరిగేషన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 51 శాతం, కృష్ణా డెల్టాలో 49 శాతం వర్షపాతం లోటు. ఎల్‌నినో ప్రభావంతో కష్ణా పరివాహక ప్రాంతంలో వర్షాలు తగ్గాయి. ఎగువ ప్రాజెక్టుల్లో కుషన్ నీటి కారణంగా శ్రీశైలానికి ప్రవాహాలు తగ్గాయి. ప్రభుత్వం తాగునీటికే తొలి ప్రాధాన్యత ఇచ్చింది. 2027 జూన్ వరకు తాగునీటి అవసరాల కోసం నీటి నిర్వహణ. పులిచింతల నీటిని కూడా తాగునీటి అవసరాల కోసం భద్రపరిచారు. పట్టిసీమ ద్వారా కష్ణా డెల్టాకు నీటి సరఫరా కొనసాగుతోంది. గోదావరిలో ప్రవాహాలు తగ్గడంతో పట్టిసీమ పంపింగ్‌పై ప్రభావం. కృష్ణా డెల్టా సాగుకు అవసరమైన నీటి లభ్యత ప్రస్తుతం లేదు. పట్టిసీమలో అన్ని పంపులను ఒకేసారి నడపడం సాధ్యం కావడం లేదు. ఏలూరు, కష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల 60 లక్షల మందికి తాగునీటికి ప్రాధాన్యత. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించి తదుపరి నిర్ణయాలు. ఆర్ఎంసీ నుంచి అనధికారికంగా నీరు తీసుకోవద్దని రైతులకు విజ్ఞప్తి. అనధికారిక పంపుల వినియోగాన్ని అరికట్టేందుకు చర్యలు. ఆర్ఎంసీ పరిధిలో ప్రస్తుతం వరి సాగు చేయవద్దని సూచన. మధ్యలో నీరు లేక పంట నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరిక. భవిష్యత్తులో నీటి లభ్యత పెరిగితే వ్యవసాయ శాఖతో కలిసి నిర్ణయం. తాగునీటి తర్వాతే ఆరుతడి పంటలకు నీటి కేటాయింపు. కృష్ణా డెల్టా పరిధిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం

**నీట్ పేపర్ లీకేజ్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి**

**అంకుశం న్యూస్ ఉరవకొండ జూలై 24 :** నీట్ పేపర్ లీకేజ్ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని చేపట్టిన విద్యాసంస్థల బంద్ ఉరవకొండలో విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎం. హరూన్ రషీద్,ఏఐవైఎఫ్ నాయకులు నవీన్ మాట్లాడుతూ...2014 నుండి దేశవ్యాప్తంగా 152 పరీక్షా పేపర్లు లీక్ అవ్వడం చాలా దౌర్భాగ్యం అని వారు మండిపడ్డారు. నీట్ పేపర్ లీకేజ్ కారణంగా దేశవ్యాప్తంగా 22 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. నీట్ పేపర్ లీకేజ్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ, ప్రభుత్వం జవాబుదారీతనంగా వ్యవహరించాలని గత నెల రోజులుగా ఆందోళనలు దేశవ్యాప్తంగా జరుగుతున్నా20వ తేదీన లక్షలాది మంది విద్యార్థులు శాంతియుతంగా నిర్వహించిన పార్లమెంట్ మార్చ్ విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం కదం తొక్కారు, విద్యార్థి, యువతపైన అత్యంత అమానవీయంగా లాఠీ చార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ను ఉపయోగించి వేలాదిమంది విద్యార్థులపై ఢిల్లీ పోలీస్ లు వ్యవహరించడం హేయమైన చర్య అన్నారు. ఒక విద్యార్థిని హాస్పిటల్లో వెంటిలేషన్ పైన ఉన్నారు, విద్యార్థుల ప్రజాస్వామ్యం కాపాడాలని, దేశ విద్యా వ్యవస్థలో సమూలమార్పులు కావాలని,నీట్ పరీక్షా విధానం రద్దుచేసి రాష్ట్రాల వారీగా మెడికల్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ, నీట్ తదితర పరీక్ష పత్రాల లీకేజ్ ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉరవకొండ నియోజకవర్గం లో రాష్ట్రవ్యాప్త బంద్ విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉరవకొండ మండల అధ్యక్షుడు రాజేష్,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్న రాయుడు, సుల్తాన్, ఎస్ఎఫ్ఐ నాయకులు తిరుమలేష్,సాయి,మారుతి,కార్తిక్,ప్రవీణ్,సుధీర్,లోకేష్ సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యాసంస్థలు మాత్రం పోలీసులను కాపలా పెట్టుకుని. బంద్ ను అడ్డుకోవడం దుర్మార్గం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు...



**అంకుశం న్యూస్,రాయదుర్గం, జూలై : 24** విద్యార్థుల ఆత్మహత్యలకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛందంగా బంద్ ప్రకటించాల్సింది పోయి బిజెపికి వత్తాసు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వం రానున్న స్థానిక ఎన్నికలో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తాం ఏఐఎస్ఎఫ్ అనంతరం జిల్లా కోశాధికారి ఆంజనేయులు ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కావలి కోట్రేష్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ పై శాంతియుతంగా బంద్ నిర్వహించిన. ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్. నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం – కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజ్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జులై 24న వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ లో భాగంగా రాయదుర్గం నియోజకవర్గంలో శాంతియుతంగా బందు నిర్వహిస్తున్న నాయకులను రాయదుర్గం పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్. తీవ్రంగా ఖండిస్తున్నాము. రాయదుర్గం పట్టణ సిపిఐ కార్యాలయం నుండి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వద్ద బంద్ నిర్వహించడానికి వెళ్లిన విద్యార్థి, యువజన సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బంద్ నిర్వహిస్తే, నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారు. నీట్ లీకేజ్ వల్ల దేశవ్యాప్తంగా 22 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారు" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు,ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు.

# కాపు విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న విదేశీ విద్య నిధులను విడుదల చేయండి

**రాష్ట్ర ప్రభుత్వానికి సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ వినతి**

**అంకుశం న్యూస్ విజయవాడ, జూలై 24:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాపుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని కాపుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కాపు కార్పొరేషన్ ద్వారా పెండింగ్ లో ఉన్న విదేశీ విద్య నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సీనియర్ రాజకీయ నాయకులు, కాపు సామాజిక వర్గ ప్రముఖులు ఆకుల శ్రీనివాస్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాపు కార్పొరేషన్ నిర్వహణలో జరుగుతున్న పరిణామాలు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అకుల శ్రీనివాస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కాపు సామాజిక వర్గ అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన కాపు కార్పొరేషన్ నేడు సరైన నిధులు లేక, ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిర్వీర్యమైపోయే పరిస్థితికి చేరుకుందన్నారు. ప్రస్తుతం కాపు కార్పొరేషన్‌కు కేటాయించాల్సిన నిధులను పూర్తిగా విస్మరించడం వల్ల ఎంతో మంది విద్యార్థులు నష్టపోతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విదేశీ విద్యను అభ్యసించాలనుకునే కాపు విద్యార్థులకు అందాల్సిన ఆర్థిక సహాయం, పెండింగ్‌లో ఉన్న విదేశీ విద్య నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులకు ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించాలన్నారు. కాపు కార్పొరేషన్‌కు పూర్తి స్థాయి నిధులు కేటాయించి, దానిని కేవలం నామమాత్రపు సంస్థగా కాకుండా నిజమైన సంక్షేమ వేదికగా మార్చాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాపు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**

**అంకుశం న్యూస్అనంతపురం, జూలై24 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోనిఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నెలవారీ తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా చర్యలను, లాగ్ బుక్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్ల వద్ద లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ అనంతపురము ప్రేమనాథ్ కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## భూమి ఆక్రమణకు నిరసనగా 30న ఉరవకొండలో వైసీపీ ఆందోళన



**అంకుశం న్యూస్ ఉరవకొండ జూలై 24 :** కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కొడికి గోవిందు అల్లుడు పి. విజయ్‌కుమార్‌కు చెందిన 21.05 ఎకరాల భూమిని టీడీపీ నాయకులు దౌర్జన్యంగా ఆక్రమించినందుకు నిరసనగా ఈ నెల 30న ఉరవకొండలో భారీ ఆందోళన నిర్వహించనున్నట్లు ఉరవకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ప్రకటించారు. శుక్రవారం ఉరవకొండలోని వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు డి. సురేష్ అధ్యక్షతన బీసీ సెల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ విడపనకల్లు మండలం వేల్పుమడుగు గ్రామంలోని సర్వే నంబర్ 141లో ఉన్న 21.05 ఎకరాల భూమిని వైసీపీ నాయకులు గోవిందు అల్లుడు పి. విజయ్‌కుమార్ 2023లో చట్టబద్ధంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం అధికార పార్టీ నాయకుల అండతో కొందరు వ్యక్తులు ఆ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించి,భూ యజమాని తన సొంత భూమిలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ భూమిపై పి. విజయ్‌కుమార్‌కే పూర్తి హక్కులు ఉన్నాయని హైకోర్టు స్పష్టం చేసినప్పటికీ,రెవెన్యూ,పోలీసు అధికారులు కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అంతేకాక, పొలంలో ఉన్న సుమారు రూ.5 లక్షల విలువైన బోర్లు, పైపులను ధ్వంసం చేశారని, భూమిని ఆక్రమించిన వారి పేర్లతో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పి. విజయ్‌కుమార్‌కు చెందిన భూమిని వెంటనే స్వాధీనం చేసి అప్పగించాలని, భూమిని ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 30న ఉరవకొండలో వైసీపీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన నిర్వహించనున్నట్లు విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేంద్ర,కార్యదర్శి గోవిందు,మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ,బీసీ సెల్ నాయకులు వీరన్న,డోనేకల్. కురుబ. రమేష్,ధనుంజయ,జోగి హనుమంతు,బద్రి,రమేష్,ఈడిగ ప్రసాద్,వడ్డే గంగాధర్,నరేష్,వైసీపీ నాయకులు అశోక్‌కుమార్,బసవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పరీక్ష శిబిరం.. కంటి వైద్య నిపుణులు డాక్టర్ నరసింహులు.



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై, 25** పట్టణంలోని ఎస్బిఐ కాలనీ మధు కంటి వైద్యశాలలో ప్రతినెల నాలుగవ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు చక్కెర వ్యాధి (షుగర్) రక్తపోటు (బిపి), కంటి రెటీనా పరీక్షా శిబిరమును నిర్వహిస్తున్నట్లు కంటి వైద్య నిపుణులు, రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మధు కంటి వైద్యశాలలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు అధికమంది కి చక్కర వ్యాధి అధిక రక్తపోటు, కంటి రెటీనాతో బాధపడుతున్నారని, వీటిని జీవన సైడ్ కి సంబంధించిన వ్యాధులుగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ జబ్బులతో బాధపడుతున్న వారు క్రమం తప్పకుండా వైద్యుల వైద్యుల వద్ద చికిత్స చేయించుకోవాలని తెలిపారు. కావున జూలై నెల 26వ తేదీ ఆదివారం ఈ ఉచిత పరీక్షా శిబిరం ఉంటుందని వారు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి సందర్భంగా పూలమాలలతో నివాళులర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి, మనోజ్

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 24:** ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం, అధికారులు వ్యతిరేకించినా బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఒప్పించి సర్ ఆర్థర్ కాటన్ గోదావరి బ్యారేజ్ నిర్మాణం చేయడం జరిగిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తి మండలం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి పురస్కరించుకుని పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోదావరి డెల్టాని సుసంపన్నం చేసిన కాటన్ మహాశయుడిని నిరంతరం స్మరించుకునే విధంగా పిల్లలకు పూర్వీకులు కాటన్ రెడ్డి, కాటన్ రాజు అనే పేర్లు కూడా పెట్టుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు తేనెల శ్రీను,గొల్లు హేమతులసి, గిరడా గంగాభవాని, చింతా సురేష్ రెడ్డి,గొలుగూరి గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడమే లక్ష్యంగా డ్రోన్ తో పిచికారీ రైతులకు తెలిసే విధంగా ప్రదర్శన

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 24:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి డివిజన్ పరిధిలోని కొప్పవరం గ్రామంలో ఈరోజు ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా డ్రోన్ పిచికారీ ప్రదర్శన విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (ఇూవీ) తాతారావు మాట్లాడుతూ.. గ్రామంలోని రైతులందరికీ ప్రకృతి వ్యవసాయాన్ని మరింత సులభంగా, వేగంగా విస్తరించేందుకు డ్రోన్ పిచికారీ ఒక సమర్థవంతమైన మార్గమని సూచించారు. ఆధునిక సాంకేతికతను ప్రకృతి వ్యవసాయంతో అనుసంధానం చేయడం ద్వారా రైతులకు శ్రమ, సమయం, ఖర్చు తగ్గడంతో పాటు ప్రకృతి వ్యవసాయం మరింత విస్తృతంగా చేరువ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొప్పవరం గ్రామంలో ఐదు మంది రైతులకు చెందిన 10 ఎకరాల వరి పొలాల్లో డ్రోన్ ద్వారా ప్రకృతి వ్యవసాయ ద్రావణాల పిచికారీ నిర్వహించారు. అంతేకాకుండా, ఈ వినూత్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి అనుభవాలను పంచుకోవడానికి మండపేట డివిజన్‌కు చెందిన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొని క్రాస్ లెర్నింగ్ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ తాతారావు, అడిషనల్ డిపిఎం శ్రీమతి హరీష, అనపర్తి డివిజన్ మాస్టర్ ట్రైనర్ శ్రీ సుధాకర్, ఎఫ్ఎమ్‌టి శ్రీమతి మాధురి, ఐసిఆర్పీలు శ్రీమతి జ్యోతి , శ్రీమతి తులసి తదితరులు పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి రైతు వద్దకు సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు ఇలాంటి డ్రోన్ పిచికారీ కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.



## పార్వతీపురానికి కుంకీ ఏనుగుల తరలింపు

-మొదటిపేజీ తరువాయి

కుంకీల రెండో అంచె ప్రయాణాన్ని జెండా ఊపి సాగనంపారు. ఈ సందర్భంగా ప్రయాణంలో కుంకీల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై అటవీ శాఖ అధికారులకు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. గుచ్చిమి క్యాంపునకు చేరిన అనంతరం నిపుణుల పర్యవేక్షణలో అక్కడి వాతావరణ పరిస్థితులకు అలవాటుపడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జయంత్, అభిమన్యుల సేవలు పార్వతీపురం పరిసర ప్రాంతాల్లో మానవ--ఏనుగు ఘర్షణల నియంత్రణకు ఎంతో పయోగపడనున్నాయని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ తెలిపారు. ప్రజల భద్రత, రైతుల పంటల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ లక్ష్యాలను కూటమి ప్రభుత్వం శాస్త్రీయ, మానవీయ విధానాలతో చేపడుతున్న చర్యల్లో భాగంగా కుంకీలను తరలిస్తున్నామని అన్నారు. ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి ఏనుగుల గుంపులు తరచూ పార్వతీపురం మన్యం జిల్లాలోకి ప్రవేశిస్తూ పంటలు, ఆస్తులకు నష్టం కలిగిస్తున్న నేపథ్యంలో, మానవ--ఏనుగు ఘర్షణల నివారణకు కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా ఈ కుంకీ ఏనుగులను గుచ్చిమి శిబిరానికి తరలిస్తున్నారు. మానవ--ఏనుగు ఘర్షణల నివారణ చర్యల్లో భాగంగా కుంకీ ఏనుగులైన జయంత్, అభిమన్యులను వినియోగిస్తారు. గతంలో పలమనేరు, చిత్తూరు ప్రాంతాల్లో నిర్వహించిన పలు కీలక ఆపరేషన్లలో ఈ రెండు కుంకీ ఏనుగులు కీలక పాత్ర పోషించాయి. అడవి ఏనుగుల గుంపులను సురక్షితంగా అటవీ ప్రాంతాలకు మళ్లించడంలో ఎంతో చురుకుగా వ్యవహరించాయి

## రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పునఃప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని వైఎస్ఆర్సిపి డిమాండ్...



**అంకుశం న్యూస్, అనంతపురం,జులై :24** 30వ తేదీన చెన్నకొత్తపల్లి మండలం న్యామద్దల గ్రామంలో రైతుల కోసం నిర్వహించే పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరిన మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ , నేడు అనంతపురం పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ రాయలసీమ రైతాంగానికి శాశ్వత సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో గత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని తీవ్ర విమర్శలు చేశారు. రాయలసీమ ప్రజల దశాబ్దాల కల అయిన ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, రాజకీయ కక్షసాధింపు ధోరణితో దానిని అటకెక్కించి లక్షలాది మంది రైతుల ఆశలపై నీళ్లు చల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసి, రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ లాభనష్టాలకే ప్రాధాన్యత ఇవ్వడం దురదృష్టకరమని మండిపడ్డారు. కృష్ణా జలాలపై రాయలసీమకు ఉన్న న్యాయమైన హక్కులను సాధించడంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శిస్తూ, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పునఃప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ హక్కులు పరిరక్షించబడే వరకు, రాయలసీమకు సాగునీరు అందే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలిసి రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి , మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప , హిందూపురం సమన్వయకర్త దీపిక వేణు రెడ్డి , మరియు సత్యసాయి జిల్లాకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## కార్పొరేట్ స్కూల్స్ ని తలపించేలా ప్రభుత్వ బడులు కనిపిస్తున్నాయి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్



**అంకుశం న్యూస్,అనంతపురం, జూలై:24:** విద్యా వ్యవస్థలో మార్పులకు ఇదే నిదర్శనం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.శారదా మున్సిపల్ బాలకల ఉన్నత పాఠశాలలో మెగా పీటీఎం కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడిన ఎమ్మెల్యే. పాఠశాలలో విద్యా బోధన,సౌకర్యాలు, తల్లికి వందనంపై ఆరా తీశారు.పాఠశాలల్లో సౌకర్యాలపై సంతోషం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి ఆటల పోటీల్లో పాల్గొనీ టగ్ ఆఫ్ వార్ ఆడిన ఎమ్మెల్యే దగ్గుపాటి అనంతరం విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తల్లికి వందనం పథకం కింద వారి పిల్లలకి వారి ఖాతాల్లో డబ్బు జమాయినందుకుగాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముదిగుబ్బ రూరల్ పరిధిలోని ప్రజల భద్రతపై కీలక సమావేశం

సీసీ కెమెరాలు ఏర్పాటు మహిళల భద్రతపై కార్యచరణ రూపకల్పన, ముదిగుబ్బ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీత



**అంకుశం న్యూస్,ముదిగుబ్బ జూలై :24:** ముదిగుబ్బ మండల కేంద్రంలోని ముదిగుబ్బ మండల ప్రజా పరిషత్ ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ప్రజల భద్రత శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించి కీలక సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగినది.ఎంపీడీవో షేక్ ఖాజావలి ముదిగుబ్బ సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీత పట్నం సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ హర్షద్ ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి( క్లస్టర్-3) ఇన్చార్జి మద్దన్నగారిపల్లి చిన్నగాని నరసింహా యాదవ్ పాల్గొన్నారు ఈ సమావేశంలో ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు.ముఖ్యంగా మహిళలు శాంతి భద్రతలు పరిరక్షణకు చేపట్టాల్సిన కార్యక్రమాలను సమీక్షించారు పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రధాన రహదారులు ముఖ్య కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు అంశంపై చర్చించి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన కార్యచరణ పై అభిప్రాయాలపై తెలుసుకున్నారు అదేవిధంగా భవిష్యత్తు కార్య చరణ ప్రణాళికలను రూపొందించి ప్రజల్లో అవగాహన కల్పించేలా వాల్ పోస్టర్లు రూపకల్పనకు నిర్ణయం తీసుకున్నారు పోస్టర్లు ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాలను గుర్తించి సంబంధిత ప్రాంతాలలో వీటిని ఏర్పాటు చేసేందుకు ఎంపీడీవో అనుమతి పొందినట్లు తెలిపారు ప్రజల భద్రత శాంతి భద్రతల పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

## విద్యా విలువలు పెంపొందించుకోవాలి

మెగా పేరెంట్స్ మీట్ లో ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి....

ఘనంగా జరిగిన పేరెంట్స్ మీట్




**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 24** ప్రతీ విద్యార్థిణీ తమ తమ బాధ్యత మరువరాదనీ విద్యా విలువలు పెంపొందించుకోవాలని ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎమ్. వనిత వాణి పేర్కొన్నారు. శుక్రవారం మెగా పేరెంట్స్ ప్రత్యేక సమావేశం లో ఆమె విద్యార్థిణి ల నుద్దేశించి మాట్లాడుతూ తల్లి తండ్రులు మీపై ఎంతో ఆశ పెట్టుకుని చదివిస్తున్నారని వారి ఆశలు ఆశయాలు నిజం చేయాలి అంటే నేటి సమాజం లో టీవీ సెల్ ఫోన్ లకు దూరం గ్గc ఉండాలన్నారు. సెల్ ఫోన్ ద్వారా విజ్ఞాన విషయాలు తెలుసుకోవాలి తప్ప అసభ్య యాప్ లకు దూరం గ్గc ఉండాలని చక్కగా చదువుకుని విజన్ విజ్ఞాన బాట లో నడవాలన్నారు. శ్రద్ధ గ్గc చదివితే సాధించలేనిది ఏదీ లేదన్నారు. పేరెంట్స్ సలహాలు సూచనలు ఈ సందర్భంగా స్వీకరించడం జరిగింది. ఉన్నత భావాలతో ఇంటర్ విద్యార్థిణి లు ముందుకు సాగి పోవాలన్నారు.పెద్దలను గురువులను గౌరవించాలన్నారు. మంచి అలవాట్లతో స్వచ్ఛ భారత్ సంకల్పం తో విజయాలు సాధించి విద్యా రంగంలో గొప్ప పేరు తీసుకు రావాలి అన్నారు. ప్రభుత్వం ఇంటర్ విద్య కు కూడా తల్లికి వందనం పథకం కొనసాగించడం విశేషం అన్నారు. అందుకే ఈ ప్రభుత్వం ప్రోత్సాహం విద్య ను అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల కమిటీ తరుపున బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్ మరియూ బీసీవెల్ఫేర్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం విద్యార్థిణి ల తల్లులు కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు బీసీ హాస్టల్ 23లక్షలతో అభివృద్ధి పనులు

రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత





**అంకుశం మూవీస్, ఆత్మకూరు, జూలై: 24** ఆత్మకూరు మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందించారు. శుక్రవారం మెగా పీటీఎం కార్యక్రమం అనంతరం ఆమె నేరుగా బాలుర వసతి గృహానికి వెళ్లారు. అక్కడున్న పరిస్థితులను పరిశీలించారు. వసతి గృహంలో మంచాలు ఉన్న వాటిని ఉపయోగించకపోవడం, అలాగే విద్యార్థులు ఎందుకు కింద పడుకుంటున్నారన్న అంశాలను తెలుసుకున్నారు. ఒకే మంచంలో పైన కింద ఇద్దరు పడుకునేలా ఉండటం, అవి ఫ్యాన్ కు తగిలేలా ఉన్నాయని అక్కడి వార్డెన్లు ఇతర సిబ్బంది తెలిపారు. గతంలో మంచాలు వేశామని.. ఫ్యాన్ లు పిల్లలకు తగిలి పిల్లలు గాయపడుతున్న కారణంగా వాటిని వేరే హాస్టల్ కు పంపినట్టు వివరించారు. అలాగే శానిటేషన్, త్రాగునీటి సమస్య గురించి కూడా ఆరా తీశారు. వెంటనే ఎంపీడీఓ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్, పంచాయతీ సెక్రెటరీతో చర్చించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. టాయిలెట్స్ ప్రతి రోజు శుభ్రం చేయించాలని.. తాగునీటి సమస్య ఎప్పుడు ఉన్నా వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. హాస్టల్ ప్రహరీ గోడ వెలుపలి వైపు ఉన్న పేడ ఎరువు దిబ్బలను ఆమె గమనించారు. తక్షణమే వాటిని అక్కడి నుంచి తొలగించేలా యజమానులకు చెప్పాలని ఆదేశించారు. ప్రస్తుతం వసతి గృహంలో 23లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని.. ఇంకా 9లక్షల నిధులు కూడా ఉన్నాయన్నారు. వసతి గృహంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

## దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు వైద్య విద్య ప్రవేశ పరీక్షలలో అవకతవకలు ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి సి.జాఫర్....



**అంకుశం న్యూస్, అనంతపురం, జూలై:24** భారతదేశ వ్యాప్తంగా కాక్రోచ్ జనతా పార్టీ, సిపిఐ, విద్యాసంస్థల బంద్ పిలుపుమేరకు ఆల్ ఇండియా తంజీమ్ ఏ ఇన్సాఫ్, ఎస్సి ఎస్టీ, సిపిఐ ఎం ఎల్ లిబరేషన్, బుడగజంగాలు ఐక్యంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతపురం టవర్ క్లాక్ సమీపంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి. జాఫర్ ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ ఎస్టీ కన్వీనర్ సాకె హరి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ వేమన, బుడగ జంగాల నాయకులు అంజి, ఇన్సాఫ్ గౌరవాధ్యక్షులు అల్లిపీరా,ఇన్సాఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు, చాంద్ భాషా, ఖాజా హుస్సేన్, జహంగీర్, ఇస్మాయిల్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాక్రోచ్ జనతా పార్టీ, (సీజెపి) నీట్,యూజీ ప్రశ్నాపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా విద్యాసంస్థల బంధుకు పిలుపునివ్వడం జరిగింది. 2014లో బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత 12 సంవత్సరాల కాలంలో 152 మార్లు ప్రశ్నాపత్రాల లీకేజి జరిగింది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు వైద్య విద్య ప్రవేశ పరీక్షలలో అవకతవకలు, అక్రమాలు, అవినీతి, లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద 30,40 రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టుగా వివరిస్తున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, లీకేజీలను అరికట్టలేని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తప్పుకోవాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ పరిష్కరించలేని ప్రభుత్వం జులై 20 తేది విద్యార్థులపై పోలీసులు పాశవికంగా,అమానుషంగా కర్కశంగా లాఠి చార్జి చేసి విద్యార్థులు, విద్యార్థినులను తలలు పగిలే విధంగా కాళ్లు చేతులు విరిగే విధంగా ఆసుపత్రులలో అడ్మిట్ అయ్యే పరిస్థితికి రావడం దుర్మార్గమైన చర్య సోనం వాంగ్చుక్ 26 రోజులుగా నిరాహార దీక్ష చేస్తూ విద్యార్థులకు మద్దతు పలకడం జరిగింది. సీజేపీ ప్రభుత్వం ముందు నాలుగు డిమాండ్ నుంచింది . ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఇవ్వాలని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు జరగాలని, టెంటు వద్దకు, లేదా మధ్యస్థ వేదిక ద్వారా చర్చలు జరపాలని డిమాండ్ చేయడం జరిగింది. కేంద్ర బిజెపి ఈ దిశగా ఆలోచించకుండా ఉద్యమాలను ఉక్కు పాదముతో అణిచివేయడానికి ఎన్ ఎస్ ఏ, చట్టాన్ని తీసుకొని వచ్చి 12 రోజుల నుండి 12 నెలల వరకు ఏ కారణమూ లేకుండా జైల్లో పెట్టే దుర్మార్గ చర్యలకు పాల్పడబోతున్నది. తక్షణం ఎన్ఎస్ఏ ఆలోచన విరమించుకోవాలని విద్యార్థుల డిమాండ్లను ఆమోదించాలని ఐక్య ప్రజా సంఘాల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాము. సి.జాఫర్ ఆల్ ఇండియా తంజీం ఏ ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ .

## నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై సీఎం.చంద్రబాబు, పవన్ కల్యాణ్, వైయస్ జగన్ మోహన్ రెడ్డి, స్పందించాలి అమర్ యాదవ్...




**అంకుశం న్యూస్, అనంతపురం, జూలై : 24** భారతదేశ వ్యాప్తంగా నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్ టెస్ట్) ప్రశ్న పత్రం లీకేజీ వ్యవహారంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం.పవన్ కళ్యాణ్, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వంటి ముఖ్య నేతలు స్పందించాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ అన్నారు. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కారణంగా అనంతపురం నగరంలో విద్యార్థి జేఏసీ నేతల అన్ని ప్రైవేట్,కార్పొరేట్, ప్రభుత్వ విద్యా సంస్థలను బంద్ చేపించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ యూనివర్సిటీలో విలేకరుల సమావేశంతో అమర్ యాదవ్ మాట్లాడుతూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థి, యువత పైన ఢిల్లీ పోలీసులు అనవసరంగా లాఠీ ఛార్జ్ చేయడం దారుణమన్నారు. నీట్ పేపర్ లీకేజ్ వలన కొన్ని సంవత్సరాల నుంచి కష్టపడి చదివిన చదువు వృధా అయిందన్నారు. ఆవేశంతో లక్షలాది మంది విద్యార్థులు యువతీ యువకులు దేశ రాజధాని ఢిల్లీకి వస్తే, బీజేపీ ప్రభుత్వం ఉద్యమాన్ని అణచివేసే దిశగా విద్యార్థుల పైన లేనిపోని ఆరోపణలు చేసి, విద్యార్థుల పైన విద్యార్థి సంఘాల పైన పలు రాజకీయ సంస్థల పైన దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. గోటితో పోయేదాన్ని గొడ్డలి వరకు తెచ్చుకున్నారు ఒక మంత్రి రాజీనామా తో సర్దు మునిగే వివేదాన్ని అనవసరంగా ఇంత దూరంగా ఉద్యమాన్ని తీసుకెళ్లారని తెలిపారు. తమిళనాడు రాష్ట్ర తరహాలో ఆంధ్రప్రదేశ్ లో కూడా నీట్ ను రద్దు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ బంద్ లో వివిధ విద్యార్థి సంఘాల నేతలు ప్రశాంత్, బీసీ రాజేష్, పోలార్డ్ నరేష్,శివుడు,ప్రవీణ్,విజయ్,గోవర్ధన్, గోవింద్, యశ్వంత్, రేవంత్, మురళి,తదితర విద్యార్థి సంఘాల నేతలు పాల్గొన్నారనీ ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ అన్నారు.

## డాగురే సురక్ష యోజన పథకాన్ని" సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లాఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 24:** ప్రతి ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు "డాగురే సురక్ష యోజన పథకాన్ని" సద్వినియోగం చేసుకోవాలని తూర్పుగోదావరి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి పిలుపునిచ్చారు.శుక్రవారం మురళి విజయవాడలో వచ్చే నెల 1,2,3 తేదీల్లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ప్రదర్శనకు సంబంధించి అనపర్తి ప్రాంత ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులకు ఆహ్వాన పత్రిక అందజేశారు. న్యూ కెమెరాలు, కొత్త టెక్నాలజీ క్లాసులు, పాత కెమెరాల అప్డేట్ తో పాటు వీడియో గ్రాఫర్, ఫోటోగ్రాఫర్లకు ఉపయోగపడే ఈ ట్రేడ్ షోలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. డాగురె సురక్ష యోజన పథకం ద్వారా సభ్యునికి, జీవిత భాగస్వామికి అనుకోకుండా మృతి సంభవిస్తే లబ్ధిదారుల పిల్లల పేరు పై రూ.2 లక్షలు డిపాజిట్ రూపంలో ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనపర్తి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు కోటి చిట్టిబాబు, లీలా నాగు, వెంకట్, గంగాధర్, ఇమామ్, రఘు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి, కనపర్తి అసోసియేషన్ సభ్యులు జికె గోపి, శ్రీనివాస్, నాగు,సందీప్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ వారాహి మాత ఆలయంలో మహా చండీయాగంతోగుప్త నవరాత్రుల ముగింపు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 24:** బిక్కవోలు మండలం బలభద్రపురంలో ఉన్న శ్రీ భూగర్భ వారాహి మాత ఆలయంలో గుప్త నవరాత్రుల ముగింపు సందర్భంగా వారాహి అమ్మవారు దివ్యమైన లలితా వారాహి రూపంలో దర్శనమిచ్చారు.శుక్రవారం అమ్మవారిని ప్రత్యేక పుష్పాలు, ఆభరణాలతో సుందరంగా అలంకరించారు.

తెల్లవారుజాము నుండే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చనాల నడుమ అమ్మవారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, అష్టోత్తర శతనామార్చన, కుంకుమ పూజలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గుప్త నవరాత్రుల ముగింపు సందర్భంగా నేడు (శనివారం) ఉదయం 9 గంటలకు మహా చండీయాగం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. యాగంలో భక్తులు పాల్గొని శ్రీ భూగర్భ వారాహి మాత అనుగ్రహాన్ని పొందాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి





**పండుగ వాతావరణంలో మెగా పీటీఎం**

**తల్లిదండ్రులు గురువులతో పాటు విద్యార్థుల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి**

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అంకుశం న్యూస్‌అనంతపురం, జూలై 24:-** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధన దిశగా ముందుకు వెళ్లినట్లయితే అనుకున్నది సాధించవచ్చునని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం గార్లదిన్నె జిల్లా పరిషత్ పాఠశాలలో తల్లి తండ్రుల ఆత్మీయ సమావేశం మెగా పిటిఎం 4.0 కార్యక్రమం అత్యంత ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థి ఇప్పటి నుంచే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధన దిశగా ముందుకు వెళ్లి తల్లిదండ్రులు గర్వించే విధంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తూ పెద్దపీట వేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఈసారి పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు మంచి మార్కులతో 100% ఉత్తీర్ణత సాధించాలన్నారు. నేడు పండుగ వాతావరణంలో మెగా పీటీఎం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తల్లిదండ్రులు కూడా గురువులతో పాటు విద్యార్థుల విద్యాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. మెగా పేరెంట్ టీచర్ సమావేశం ఏర్పాటు చేయడం వల్ల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మధ్య సహృద్భావం ఏర్పడుతుందన్నారు. మరియు తల్లిదండ్రులకు తమ పిల్లల విద్యా స్థాయి, స్పోర్ట్స్ తదితర అంశాలలో ఏ విధమైన స్థాయిలో తమ పిల్లలు ఉన్నారని ఒక అవగాహన కలుగుతుందన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఇంటికి వచ్చిన తర్వాత వారు హోమ్ వర్క్, స్టడీ చేసేలా చూడాలన్నారు. విద్యార్థుల చదువు, విద్యా సామాగ్రి, భోజన సదుపాయం మెరుగ్గా ఉండేందుకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల పర్యవేక్షణలో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం సందర్భంగా విద్యార్థినిలు వారి తల్లిదండ్రులకు పూలతో పాదాభివందనం చేయగా తమ పిల్లలను తల్లిదండ్రులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ పాఠశాలకు హిందీ ఉపాధ్యాయుల కొరత ఉందని, ప్రహరీ గోడ నిర్మించాలని, ప్లే గ్రౌండ్ చదును చేయించాలని మంచినీటి సమస్య పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ వారికి తెలిపారు. కలెక్టర్ చేతుల మీదుగా మెమెంటో ప్రశంసా పత్రం అందుకున్నారు. పి.రాహుల్ గార్లదిన్నె జిల్లా పరిషత్ హైస్కూల్ లో 9వ తరగతి చదువుతున్న పి.రాహుల్ అనే దివ్యాంగ విద్యార్థి స్టేట్ ఒలంపిక్స్ 400 మీటర్స్ లో గోల్డ్ మెడల్, 100 మీటర్స్ లో సిల్వర్ మెడల్, సాధించడంతో జిల్లా కలెక్టర్ అతనికి మేమేంటో, ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు. గార్లదిన్నె గ్రామానికి చెందిన హనుమంతరావు, గౌరమ్మ దాతలు జిల్లా పరిషత్ పాఠశాలలో దాదాపు రూ.40 లక్షలతో ఒకేసారి 250 మంది భోజనం చేయడానికి సరిపడే విధంగా విశాలమైన భోజనశాలను నిర్మించారని ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పాఠశాల ప్రగతి నివేదికను చదివి సభకు వినిపించారు. ఈ కార్యక్రమంలో ఏడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి తారచంద్ర నాయక్, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుంకన్న, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాం






**ఎమ్మెల్యే పరిటాల సునీత...**

**అంకుశం న్యూస్, అనంతపురం, జూలై : 24** ఏ ప్రభుత్వ పాఠశాలలో చూసినా మెరుగైన సౌకర్యాలు, మంచి మార్కులతో రాణిస్తున్న విద్యార్థులు కనిపిస్తున్నారని.. ఇది విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మార్క్ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరులోని జడ్పీ హైస్కూల్లో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఆత్మకూరులో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి ఆమె ర్యాలీగా పాఠశాల ప్రాంగణానికి చేరుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు స్వాగతం సుస్వాగతం గీతాలాపనతో స్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల తో సెల్ఫీ ఫ్రేమ్ లో సెల్ఫీలు తీసుకున్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మీ పిల్లలు ఎలా చదువుతున్నారో తెలుసుకున్నారా.. పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి, ఉపాధ్యాయులు ఎలా పని చేస్తున్నారు, భోజనం బాగుందా, తల్లికి వందనం పథకం అందిందా వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన కనిపించింది. ఆ తర్వాత విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ఆటల పోటీల్లో పాల్గొన్నారు. అందంగా ముగ్గులు వేసిన మహిళలను అభినందించారు. ఆ తర్వాత విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం ఎన్.ఆర్.ఐ పాటిబండ్ల ప్రభాకర్ 1లక్ష రూపాయలు పాఠశాలకు విరాళం అందిం చారు. పి.సిద్దారాంపురం గ్రామానికి చెందిన గుంటూరు రామాంజనేయులు ఆత్మకూరు స్కూల్ లో 1977 – 1978సం లో చదవగా.. గత డిసెంబర్ లో గుండెపోటుతో మరణించారు. అయన కుమారులు గుంటూరు మంజునాథ్, పవన్ కళ్యాణ్ లు 50వేల రూపాయలు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా విరాళం అందించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా తన మరిది రామాంజనేయులు పేరుపై 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ 1950సంవత్సరంలో ఇక్కడ ఒక పూరి గుడిసెలో పాఠశాల ప్రారంభమైందన్నారు. ఇసుకలో అక్షరాలు రాసి చదువు నేర్చుకున్నారన్నారు. అక్కడి నుంచి ముగ్గురు దాతలు ముందుకొచ్చి 4.50 ఎకరాల స్థలాన్ని అందించగా.. గ్రామస్థుల శ్రమ దానంతో పాఠశాల ఏర్పడిందన్నారు. ఇక్కడ చదువుకున్న ఎంతోమంది డాక్టర్లు, ఇంజనీర్లు వివిధ స్థాయిలలో ఉన్నారని గుర్తు చేశారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు బాగా చదుకోవాలని చూశారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చిన తర్వాత ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. గతంలో జగన్ రెడ్డి పుస్తకాలు, పిల్లలకు ఇచ్చే వాటిపై కూడా తన ఫోటోలు వేసుకున్నారన్నారు. పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదని.. మంత్రి నారా లోకేష్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోలతో విద్యా కానుక కిట్లు అందజేశారన్నారు. గతంలో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మొదటి ఏడాది కన్నా ఎక్కువగా 67లక్షల 47వేల 190మంది విద్యార్థులకు 10వేల 121 కోట్లు తల్లికి వందనం అందజేశారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోనే 39వేల749 మందికి రూ.51.67కోట్లు తల్లికి వందనం ద్వారా అందించారన్నారు. ఆత్మకూరులో మల్లికార్జున అనే వ్యక్తి ఇంట్లోనే ముగ్గురు పిల్లలకు 39వేలు అందగా.. పి.కొత్తపల్లి ముత్యాలప్ప ఇంట్లో ఐదు మంది పిల్లలు ఉండగా 65వేలు అందించారన్నారు. మెగా పేరెంట్స్ మీటింగ్ ద్వారా తమ పిల్లలు ఏ విధంగా చదువుతున్నారని తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే అనేక సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని.. క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు..

# ఎంపీఈవోల రాష్ట్రస్థాయి సహాయ నిరాకరణ ఉద్యమానికి ఏపీ ఎన్జీవో జిల్లా సంఘం సంపూర్ణ మద్దతు

**అంకుశం న్యూస్,పుట్టపర్తి, జూలై :24:** రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎంపీఈఓ ల రాష్ట్రస్థాయి సహాయ నిరాకరణ ఉద్యమం నాలుగో రోజు సత్యసాయి జిల్లా కేంద్రంలో ఉత్సాహంగా సాగింది.ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో జిల్లా సంఘం,ఏఈఓ సంఘం,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం,పలు ప్రజాసంఘాల నాయకులు ఉద్యమ శిబిరాన్ని సందర్శించి ఎంపీ ఈవో ఎంపీఈవో లకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు లింగ రామ్మోహన్ మాట్లాడుతూ,గ్రామస్థాయిలో ఎంపీఈవో లు రైతులకు,ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ వ్యవసాయ శాఖలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు.12 సంవత్సరాలుగా సేవలందిస్తున్న వారికి ఇప్పటికీ ఉద్యోగ భద్రత,కనీస వేతన భద్రత లేకపోవడం బాధాకరమని పేర్కొంటూ,ప్రభుత్వం వెంటనే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఏఈఓ జిల్లా సంఘం అధ్యక్షులు ఆనంద్ నాయక్ మాట్లాడుతూ, వ్యవసాయ శాఖలో ప్రతి కార్యక్రమం విజయవంతంగా అమలు కావడంలో ఎంపీ ఈవో ల పాత్ర ఎంతో కీలకమని, వారికి తక్షణమే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, ఏపీ మహాశివ సంఘం,పలు ప్రజాసంఘాల నాయకులు



మాట్లాడుతూ,ఎంపీ ఈవో ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ మద్దతు కొనసాగుతుందని, ఉద్యోగ భద్రతతో పాటు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు లింగ రామ్మోహన్,ఏపీ మహాశివ రాష్ట్ర అధ్యక్షులు కళాధర్, సత్యసాయి తాలూకా అధ్యక్షులు దేవేంద్ర, సహాయ అధ్యక్షులు మురళి, ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయ్ కుమార్, జిల్లా మినిస్టీరియల్ స్టాఫ్ అధ్యక్షులు ఫక్రుద్దీన్, ఏఈఓ జిల్లా సంఘం అధ్యక్షులు ఆనంద్ నాయక్, రిటైర్డ్ సూపరింటెండెంట్ గఫూర్‌తో పాటు ఎంపీఈవో నాయకులు రవికుమార్,జాఫర్ వలి,రాజేష్ బాబు, గంగారాజు,భవ్య, అనిత,లావణ్య, మీనా తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ బాబా దేవాలయంలో 28, 29 తేదీల్లో గురుపౌర్ణమి వేడుకలు





**అంకుశం న్యూస్ విజయవాడ, జులై 24:** కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాద్ లో ఉన్న శ్రీ విజయ దుర్గా సమేత శ్రీ మల్లికార్జున స్వామి మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వార్ల ఆలయంలో ఈ నెల 28, 29 తేదీల్లో (మంగళవారం, బుధవారం) అత్యంత వైభవోపేతంగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి జి వి ఎస్ పద్మావతి, ట్రస్టీలు సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, ఎం దుర్గాంజనేయులు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆరుగంటలకు శ్రీ అభయ ఆంజనేయస్వామి వారికి అభిషేకము మరియు కదళఫలములతో (అరటిపండ్లు) విశేష అర్చన జరుగుతుంది. గురు పౌర్ణమి సందర్భంగా బుధవారం శ్రీ విఘ్నేశ్వర పూజ, ఋత్విక్ వరుణ, ఉదయం 7 గంటలకు మహాన్యాస పారాయణ, సూర్య నమస్కారములు,8 గంటల నుండి శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి వారి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి 108 కళశాభిషేకం, శ్రీ దక్షిణామూర్తి స్వామి వారికి, శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారికి అభిషేకములు మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వారికి 108 కేజీల పుష్పాభిషేకము ఉదయం 10.30 గంటలకు శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతము, సాయంత్రం 5.30 గంటలకు పల్లకీ ఊరేగిపు సేవ, గ్రామోత్సవం జరుగుతాయని చైర్ పర్సన్ పద్మావతి తెలిపారు. ఉదయం 11 గంటలకు ఆలయ సన్నిధి లో అన్న సమారాధన జరుగుతుందన్నారు. యాగ్నిక బ్రహ్మ శ్రీకరంమురళీ శర్మ, ఆలయ అర్చకులు ఇటికాల నాగ పవన్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో పూజాభిషేక కార్యక్రమాలు జరగనున్నాయని ఈ కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని చైర్ పర్సన్ పద్మావతి విజ్ఞప్తి చేశారు.

## అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**అంకుశం న్యూస్,అనంతపురం, జూలై:24:** అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు అనంతపురం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## కదిరి నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా కటికెల ప్రవీణ్ నియామకం



**అంకుశం న్యూస్,కదిరి,జూలై:24:** కదిరి నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా కటికెల ప్రవీణ్ (భారత్ గ్యాస్ ప్రవీణ్) నియమితులయ్యా రూ. ఈ సందర్భంగా కదిరి ఎమ్మెల్యే ఆశీస్సులు,పార్టీ నాయకత్వం నమ్మకంతో ఈ బాధ్యతలు దక్కడం పట్ల పలువురు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.కటికెల ప్రవీణ్‌కు ఈ పదవి రావడం పట్ల ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.పార్టీ బలోపేతం,క్రిస్టియన్ మైనారిటీ సంక్షేమం, ప్రజాసేవలో మరింత చురుకుగా పనిచేసి పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

## కదిరి ఎమ్మెల్యే కందికుంట మర్యాదపూర్వకంగా కలిసిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి ఏవాంజెలిన్




**అంకుశం న్యూస్, కదిరి,జూలై :24 :** కదిరి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి ఎవాంజెలిన్ బాధ్యతలు చేపట్టిన అనంతరం కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందిస్తూ రవాణా శాఖ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ లో మెగా పీటీఎం 4.0 కార్యక్రమం లో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ...



**అంకుశం న్యూస్, బుక్కరాయసముద్ర, జూలై : 24** "పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు" అనే నినాదంతో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు పూల నాగరాజు హాజరయ్యారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆత్మీయంగా సమావేశమై విద్యా పురోగతిపై చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మెగా పీటీఎం 4.0 కార్యక్రమం లో పాల్గొన్నారు..